నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21 డిసెంబర్ 2025 13 పేజీలు


### రహదారి భద్రత మాసోత్సవాలను
# ఘనంగా నిర్వహించాలి
### - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చుని, దీనిపై రోడ్డు భద్రత మాసోత్సవాలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల 2026 నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు



### క్రైస్తవ మైనారిటీల సంక్షేమమే
# ప్రభుత్వ ధ్యేయం
### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

క్రైస్తవ మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మ పురి నియోజకవర్గ క్రిస్మస్ వేడుకల్లో జిల్లా అడి షనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి క్రైస్తవ సోదర సోదరీ మణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలి పారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఐక్యతను కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో క్రైస్తవ మైనారిటీలకు



### ఫిబ్రవరి వరకు ఆయిల్ పామ్
# సాగు లక్ష్యాలను చేరుకోవాలి
### - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఫిబ్రవరి వరకు ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. శనివారం ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖ, లోహియ ఆయిల్ పామ్ కంపనీ, మైక్రో ఇరిగేషన్ సిబ్బందికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణము పెరుగుదల కొరకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటు పై రైతులకు ఎలాంటి అపోహ వద్దని, గెలల కోత ప్రారంభమైనప్పటి నుండి ప్రతి మండల కేంద్రములో గెలల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యాన శాఖ, లోహియా కంపనీ సమన్వయముతో రైతుల వద్ద నుండి ప్రభుత్వం నిర్ధారించిన రేటుకి గెలలు కొనుగోలు చేస్తామని 10 రోజులలో రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేయబడునని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్, జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ, ఉద్యాన విస్తీర్ణ అధికారులు, లోహియా కంపనీ జనరల్ మేనేజర్, క్షేత్ర సిబ్బంది డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు.

### అంగరంగా వైభవంగా
# అయ్యప్ప పడిపూజ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. బోనాల కనుకయ్య - విజయ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాపడి పూజ మహోత్సవం, అయ్యప్ప స్వామి వ్రత దీక్షల సారాన్ని ప్రతిబింబిస్తూ భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. 2లో







# అంగరంగా వైభవంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య, తిమ్మాపూర్**

శాస్త్రోక్త విధానంలో, శ్రీ శాస్తా అర్చన రత్నం బ్రహ్మశ్రీ శ్రీ సంకేపల్లి భరత్ కుమార్ శర్మ (బాలు) గురుస్వామి (శ్రీ సుబ్రమణ్య స్వామి ఉపాసకులు) వారి వైదిక నిర్వాహణలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను అంతర్ముఖులను చేశాయి. దీక్ష, నియమాలు, సమానత్వ భావనను ప్రతిపాదించే అయ్యప్ప తత్వంకుల, మత భేదాలకు అతీతంగా అందరినీ ఒక్కటిగా నిలబెట్టే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది ఈ వేడుకలకు అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భక్తులతో కలిసి స్వామి దర్శనం చేసుకుని, గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొ న్నారు. అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనడంతో మహాత్మా నగర్ పరిసరాలు శరణు ఘోషలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సూర్య దినపత్రిక బ్యూరో బోనాల వెంకటేష్, ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో బోనాల మల్లికార్జున్, జనగామ రాజేంద్రప్రసాద్, కంటాయపాలెం వంశీకృష్ణతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ప్రజారోగ్యంపై ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలి

**- ఆర్డీవోకు ప్రజా సంఘాల వినతి**

**సూర్య, హుజూరాబాద్:**

హుజూరాబాద్ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రభుత్వం విరమించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం హుజురాబాద్ కేసి క్యాంపు లోని హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబుకు ప్రజా సంఘాల నాయకులు డంపింగ్ యార్డు ప్రతిపాదనను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను ప్రజల వ్యతిరేకతతో అక్కడి నుండి తీసివేసి హుజూరాబాద్ శివారులోని గణేష్ నగర్ లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ లో ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్,



కరీంనగర్ జిల్లాలోని పలు పట్టణాల మున్సిపాలిటీల చెత్తను తీసుకుని వచ్చి రీ సర్క్యులేషన్ పేరుతో కరెంటును ఉత్పత్తి చేస్తారని అన్నారు. మడికొండలో ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్ ను అక్కడి ప్రజల ఆగ్రహంతో హుజూరాబాద్ కు తరలించడం హుజూరాబాద్ లో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉండనవసరం లేదని వారన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ ద్వారా 10 గ్రామాల ప్రజలు, రైతులు మానసికంగా, అనారోగ్యంగా, అంగవైకల్యంగా, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు, అన్ని రకాల వ్యాధులు, చర్మ, శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయానికి, జంతువులకు, పక్షులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని, పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్న డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ముందుకు వస్తే ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, ఎండి. ఖాలిద్ హుస్సేన్, మార్త రవీందర్, సాదుల రవీందర్, బీమోజు సదానందం, గోస్కుల ముత్యం రాజు, బొంగోని రాజమౌళి, ఆర్. నర్సయ్య, ఎన్. రవి కుమార్, శ్రీనివాస్ పటేల్, కొత్తూరు రమేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో సాంకేతిక విద్య

**- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి మెరుగైన సాంకేతిక విద్య అందించేందుకు కిట్స్ కృషి చేస్తుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ ఎఫ్డిపి వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి చదువుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యముతో గ్రామీణ ప్రాంతంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించామన్నారు. కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధనను ఉపయోగించుకొని సామాజిక సమస్యలు పరిష్కరించే పరిశోధనలు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ వర్క్ షాప్ కోసం దేశములోని వివిధ ప్రాంతాల నుండి 71 మంది పీజీ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరయ్యారన్నారు. గతంలో రెండు అటల్ ఎఫ్డిపీలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉన్న ఆధునాతన పరిశోధనలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త శ్యాం సుందర్, అధ్యాపకరాలు ఎన్. లలిత, విభాగాధిపతి బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులు చట్టబద్ధ మార్గాల్లోనే వివాదాలు పరిష్కరించుకోవాలి

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి**

**సూర్య, శంకరపట్నం:**



శంకరపట్నం మండల పరిధిలోని రైతు సోదరులు వ్యవసాయ భూములకు సంబంధించిన వివాదాలను చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని కేశవపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. శేఖర్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సరిహద్దులు, గెట్లు, దారులు, నీటి మార్గాలకు సంబంధించిన చిన్న సమస్యలు ఆవేశంతో పెద్ద వివాదాలుగా మారకుండా పరస్పర సామరస్యంతో పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. చట్ట ప్రక్రియను విస్మరించి అక్రమంగా గెట్లు తొలగించడం, భూముల్లోకి బలవంతంగా ప్రవేశించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలు నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. ఇలాంటి ఘటనల్లో పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ సమస్య ఎదురైనా ముందుగా గ్రామ పెద్దలు, రెవెన్యూ అధికారులు లేదా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అలా చేస్తే చట్టబద్ధంగా, శాంతియుతంగా పరిష్కారం చూపుతామని తెలిపారు. అనవసర కేసులు, కోర్టుల చుట్టూ తిరిగి రైతులు మానసిక, ఆర్థిక నష్టాలకు గురి కాకుండా చూడడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, వివాదాల్లో చివరకు నష్టపోయేది మరో రైతేనని గుర్తుంచుకోవాలని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

## రహదారి భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలి.

(మొదటి పేజీ తరువాయి)

ఘనంగా నిర్వహించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి మాసోత్సవాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని మంత్రి వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, జిల్లాలో రోడ్లపై తరచు ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ తన రక్షణ చర్యలను చేపట్టాలని మంత్రి సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను నెల రోజులకే పరిమితం కాకుండా నిత్యం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

మరింత మెరుగైన సహకారం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేశాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయ పరిసరాలలో మట్టి, కంకర తొలగింపు

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని భీమేశ్వర భక్తుల వసతి గృహం సముదాయం, పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న చుట్టుపక్కల మట్టి, కంకర, సిమెంటు అవశేషాలను తొలగించి ప్రదేశాన్ని సుభ్రంగా ఉంచాలని గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆలయ ఈవో రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సానిటేషన్ ఏఈఈ అశోక్ కుమార్ ఏఈ రామకృష్ణారావు స్వయంగా పర్యవేక్షిస్తూ, పనులు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యం, పరిశుభ్రతకు ఆలయ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అధికారులు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లి లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు అధ్యక్షుడిగా సాసాల రాజారాం, ఉపాధ్యక్షుడిగా సాసాల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముదాం నారాయణ, కార్యదర్శిగా సాసాల చిన్న మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా సాసాల రాజయ్యలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తాం...

**- మధ్య మానేరు, అనంతగిరి జలాశయం నుంచి నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**- 15వేల ఆయ కట్టు కోసం భూసేకరణ చేపడతాం**

**సూర్య, ఇల్లంతకుంట**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే ముందస్తుగా జలాశయాల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలంలోని 'మధ్య మానేరు' జలాశయంతో పాటుగా, 'అనంతగిరి' (అన్నపూర్ణ) ప్రాజెక్టుల ద్వారా నీటిని విడుదల కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా రెండు జలశాయల్లో ఎమ్మెల్యే జల పూజ కార్యక్రమాన్ని చేపట్టి, పుష్పాలతో జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యమానేరు జలాశయం నుండి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని,మండలం తో పాటుగా గన్నేరువరం, గౌరవెల్లి వరకు నీరు వెళ్తుందని, రైతులకు మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా అనంతగిరి (అన్నపూర్ణ) జలాశయం ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందని. 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశా



మని, ఇల్లంతకుంట మండలంతో పాటుగా, బెజ్జంకి రైతులకు కూడా నీరు సాగుకు ఉపయోగిస్తున్నారు అన్నారు. ఇప్పటి వరకు 15 వేల ఆయకట్ట ద్వారా రైతులకు నీటిని అందిస్తున్నామని, మరో 15వేల ఆయకట్టు కోసం భూసేకరణ చేపట్టుతామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి భూసేకరణ చేపట్టి, రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**- పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తా... మానకొండూరు ఎమ్మెల్యే**

మండలంలోని అనంతగిరి (అన్నపూర్ణ)ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటుగా, పర్యటక మంత్రితో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు.నియోజక వర్గంతో పాటుగా ప్రతి మండలం, ప్రతి గ్రామాన్ని, అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధాకిరణ్, ఈఈ రమేష్, డిఈఎం ఉపేందర్, స్థానిక సర్పంచ్ అరుకాల నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఉట్కూరు వెంకటరమణారెడ్డి, గుడిసే ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకన్న, ఎలగందుల ప్రసాద్, ఏఈలు సమరసేన,వంశీ, నాగేందర్, ఆయా గ్రామాల నూతన సర్పంచులు మామిడి రాజు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "మా" అభాగ్యుల వృద్ధాశ్రమం నందు పండ్ల పంపిణీ

**- పండ్ల పంపిణి చేసిన ముస్తాబాద్ బీజేపీ కార్యకర్తలు**

**- ఎన్నికల్లో సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి మట్ట వెంకటేశ్వరరెడ్డి గెలుపుతో**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు. గెలుపుని పురస్కరించుకొని ముస్తాబాద్ బీజేపీ కార్యకర్తలు శనివారం రోజున గంభీరావుపేట మండలంలోని "మా స్వచ్ఛంద" సంస్థలో ఉన్న పేదలకు, వృద్ధులకు,అనాధలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం శుభసూచకం అన్నారు. నేటి నుండి ముస్తాబాద్ గ్రామపంచాయతీకి




మంచి రోజులు వచ్చాయన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ అండదండలతో మండలంలోని ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముందు వరుసలో ఉంటాడన్నారు. గతంలో ఆయన ముస్తాబాద్ మండలంలో జెడ్పిటిసిగా ఉన్నప్పుడు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అదే తరహాలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తంగా ఓ రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు మట్ట వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మలుగారి నర్సాగౌడ్ తో పాటు బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,గంగాల రాజేష్, దీటి కిరణ్,రంజాన్ వెంకటేష్, దీటి రాహుల్,బండి ప్రశాంత్, అబ్రమేని అరుణ్ కుమార్,పర్స అఖిల్‌లు పాల్గొన్నారు.

## కళాశాలకు గైరాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లిన ప్రిన్సిపల్, అధ్యాపకులు

**సూర్య,ఇల్లంతకుంట**

కళాశాలకు తరచుగా గైర్హాజరయ్యే విద్యార్థులను చైతన్యపరచి, ప్రతిరోజూ తరగతులకు హాజరయ్యేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం నేతృత్వంలో టీచింగ్,నాన్–టీచింగ్ సిబ్బంది ప్రత్యేక చైతన్య కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల హాజరును పెంచే దిశగా అవగాహన కార్యక్రమం చేపట్టి, పరిసర గ్రామాల్లో "విద్యార్థుల ఇంటింటి బాట" నిర్వహించారు.సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి తొమ్మిది గ్రామాలను సందర్శించి, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. వారి పిల్లలను ప్రతిరోజూ కళాశాలకు పంపాలని, వారిని చదువుకునేలా ప్రోత్సహించాలని కోరారు.కళాశాల ప్రిన్సిపల్ కాస దేవరాజం ఆధ్వర్యంలో ఒక బృందం జవారిపేట పారువెల్ల గన్నేరువరం గ్రామాలలో సక్రమంగా హాజరుకాని విద్యార్థుల ఇండ్లను చేరుకొని వారి తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను సక్రమంగా కళాశాలకు పంపించాలని ఇంటివద్ద చదివే విధంగా చూడాలని మాట్లాడారు.ఈ బృందంలో లెక్చరర్లు జీవన్ బాబు, రాజశేఖర్, కిషోర్ కుమార్, దేవరాజు పాల్గొన్నారు. రెండవ బృందంలో లెక్చరర్లు నయుముద్దీన్, యాదగిరి వల్లంపట్ల ఓబులాపూర్ గ్రామాలలో సక్రమంగా హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను కలిసి వారిని సక్రమంగా హాజరయ్యేలా సూచనలు చేశారు. మూడవ బృందంలో లెక్చరర్లు మల్లారెడ్డి, విజయ్,గాలిపల్లి,తాళ్లపల్లి, ఇల్లంతకుంట గ్రామాలలోని సక్రమంగా కళాశాలకు హాజరు గాని విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను



కలిసి వారు సక్రమంగా కళాశాలకు హాజరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచన చేయడం జరిగింది. విద్యార్థులను సక్రమంగా కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యత, క్రమం తప్పని హాజరు ద్వారా కలిగే లాభాలు, ఉన్నత విద్యతో లభించే అవకాశాలను వివరించారు.ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం పిల్లలు ప్రతిరోజూ కళాశాలకు హాజరైతేనే వారు మంచి ఫలితాలను సాధించగలరు. అందుకే మేము స్వయంగా గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. గ్రామాల్లో విద్యార్థులను కలుసుకొని వారికి విద్యపట్ల ఆసక్తి కల్పించేలా ప్రోత్సాహం అందించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పిలుపుకు సానుకూలంగా స్పందించి, ఇకపై నిరంతరం కళాశాలకు హాజరవుతామని హామీ ఇచ్చారు.హాజరు శాతం పెంపు దిశగా సమిష్టి కృషి చేస్తూ, కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని సంకల్పించారు. విద్యార్థుల హాజరు పెరుగుదలతోపాటు విద్యా ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## మానువాడలో అక్రమ ఇసుక డంపు పట్టుకున్న ఆర్ఐ

**సూర్య బోయినపల్లి**



మండలం మానువాడలో శనివారం వ్యవసాయ పొలాల్లో అక్రమంగా ఇసుక డంపు చేస్తున్న 10 ట్రాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ పట్టుకున్నారు. మానేరు నుంచి అక్రమంగా ఇసుకను డంపు చేస్తున్నారని తెలుసుకున్న ఆయన ఇసుక డంపులను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక డంపులు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబానికి ఉప సర్పంచ్ పరమార్శ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి మాజీ ఎంపిటిసి కేశవేణి రాజేశం అనారోగ్య భారినపడి మృతి చెందగా అ కుటుంబాన్ని గాలిపల్లి ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్ శనివారం పరమార్శించారు. ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.5 వేల నగదును అందజేశారు. ఆకుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరుకుటి ఎల్లయ్య, కేశవేణి శ్రీనివాస్. కేశవేణి భూమేష్, సుదగోని సంతోష్, తాళ్లపల్లి మనిదీప్,సుదగోని వినోద్ కూమర్‌లున్నారు.

## నూతన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు బిజెపి నాయకుల సన్మానం

**సూర్య ఇల్లంతకుంట**



నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు మండల బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ వెంకట్రావుపల్లి ఉప సర్పంచ్‌గా ఎన్నికైన అనగోని అవినాష్, వంతడుపుల 5వ వార్డు సభ్యుడు నాయిని శ్రీనివాస్‌లను శాలువ కప్పి సన్మానం చేశాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మేకల మల్లేశం, మండల నాయకులు పినికాసి అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుదల

**- హెచ్ఎం కాట్నపల్లి స్వామిరెడ్డి**

**సూర్య ఇల్లంతకుంట**



విద్యార్థులు సమతుల ఆహారాన్ని తీసుకుంటే శారీరక,మానసిక ఆరోగ్యంగా ఎదుగుదలకు సాధ్యం అవుతుందని వెల్జిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాట్నపల్లి స్వామిరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని వెల్జిపూర్ ఉన్నత పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.విద్యార్థులు స్వయంగా వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్‌ను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం అలవాట్లు కల్గి వుండాలని, జంక్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారు.ఏడవ తరగతి చదువుతున్న గాండ్ల జాహ్నవికి ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి రేగుల సాత్విక్, తృతీయ బహుమతి కముటం నందినిలు సాధించగా వారికి ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా బహుమతిలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బయోసైన్స్ ఉపాధ్యాయురాలు సి హెచ్ అరుణ దేవి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,అనురాధ,పిఏస్ హెచ్ఎం అన్నపూర్ణ, విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

# మాది రాజకీయ కుటుంబం

## - రాజకీయాలపై పూర్తి అవగాహన ఉంది - నాతోనే బిఆర్ఎస్ కేడర్ పెరిగింది
## - మిడిమిడి జ్ఞానంతో, నడ మంత్రపు సిరితో మాట్లాడిన వారి మాటలను పట్టించుకోను
## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రాజకీయం రాజకీయంగానే చేస్తానని, ఎవరో ఏదో మాట్లాడినట్టు తాను మాట్లాడననీ, పుట్టక ముందు నుండే తమది రాజకీయ కుటుంబం కావడంవల్ల, రాజకీయాలపై తనకు పూర్తి అవగాహన ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల నియోజకవర్గం లోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యం పాలై ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఏడాదికి ఎనిమిది వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వం ఏడాదికి రూ.1800 కోట్లు వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే గొప్ప సంకల్పంతో గ్రామ గ్రామాన పల్లె దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖానా పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే రాయికల్ లో ప్రభుత్వ ఆసుపత్రి బీర్పూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించి రూ. 1.40 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా లోని 20 మండలాలతో పాటు చుట్టుపక్క జిల్లాలకు చెందిన వారు వైద్య సేవల కోసం వస్తున్నారని, వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు



తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా మరో 230 పడకల ఆసుపత్రి మంజూరయిందని, రూ. 204 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని,త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. కొత్త బస్టాండ్ చేరువలో ఏర్పాటు కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి బస్సు దిగి నడిచి వెళ్లి వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. కొందరు మిడిమిడి జ్ఞానంతో మెడికల్ కళాశాల పనులు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80 శాతం పూర్తయ్యాయని, కేవలం మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శలు చేశారన్నారు. మెడికల్ కళాశాలకు రూ. 119 కోట్లు మంజూరు అయితే, కాంట్రాక్టర్ 60 కోట్ల విలువచేసే పనులు పూర్తి చేశాడని అన్నారు. అయితే నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులో కేవలం రూ. 14.80 కోట్లు మాత్రమే విడుదల కాగా, మిగతా బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేయలేనని చేతులెత్తేశాడన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కి వివరించి రూ.41.40 కోట్లు విడుదల చేయించానన్నారు. మరో 63 కోట్ల రూపాయలు వెచ్చిస్తే మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తవుతాయని అన్నారు. ఇవేమీ తెలియకుండా కొందరు మిడిమిడి జ్ఞానంతో, నడమంత్రపు సిరితో మాట్లాడుతున్నారని, వాటి జోలికి వెళ్లకుండా వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. 2013లో నర్సింగ్ కళాశాల మంజూరు కాగా, అప్పటి ఎమ్మెల్యే ఎల్. రమణ, అప్పటి మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేసినా, నర్సింగ్ కళాశాలకు స్థల కేటాయింపు జరగలేదన్నారు. ఈ విషయాన్ని ఎల్ రమణ తన దృష్టికి తీసుకురాగా రాజకీయాలను పక్కనపెట్టి కవితతో మాట్లాడి స్థలం కేటాయింపు చేయించడంతో పాటు భవన నిర్మాణ పనులు పూర్తి చేయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొన్న డిసిసి అధ్యక్షుడు నందయ్య మాట్లాడినట్లు కేసీఆర్ పోటీ చేసినప్పుడే జగిత్యాలలో మూడో స్థానం దక్కిందనే విషయాన్ని కోరుట్ల ఎమ్మెల్యే గమనించాలన్నారు. ఆయన ఇక్కడకు వచ్చి పోటీ చేస్తానంటూ మాట్లాడిన మాటలను నేను పట్టించుకోనన్నారు. తాను బిఆర్ఎస్ కండువా కప్పుకున్న సమయంలో జగిత్యాల నియోజకవర్గంలో ఎంపిటిసి అభ్యర్థులు లేరని, కౌన్సిలర్లు లేరని, తాను వచ్చిన తర్వాతే పార్టీని ముందుకు తీసుకెళ్ళానని అన్నారు. జగిత్యాలలో విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతూ, కరీంనగర్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తానన్నారు. యావర్ రోడ్డు విస్తరణను కచ్చితంగా చేసి తీరుతానని, యావర్ రోడ్డు విస్తరణ పనులు చేస్తేనే తాను సీఎంతో కలిసి పని చేస్తానన్నారు. సీఎం తనకు మాట ఇచ్చారని, కచ్చితంగా చేస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి, సర్పంచ్ బాపిరాజు, ముక్క వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో 5వ తెలంగాణ సెమినార్

### - హాజరైన జగిత్యాల జిల్లా న్యాయవాదులు

**సూర్య కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం క్లబ్ ఎన్ కె నగర్ నవభారత్ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఐదవ తెలంగాణ స్టేట్ కన్వెన్షన్‌లో శనివారం జరుగుతున్న సెమినార్‌కు జగిత్యాల జిల్లా న్యాయవాదులు బొడ్డు నరేష్,మగ్గిడి నరసయ్య,మరిపెల్లి గంగాధర్,రామకృష్ణ,తుల రాజేందర్,రాజారాంలతో పాటు పలువురు న్యాయవాదులు హాజరయ్యారు. అందరికీ న్యాయం అందించాలనే సంకల్పంతో న్యాయ వ్యవస్థపై న్యాయమూర్తులు పరిపూర్ణ అవగాహన కల్పించారు.

## ఉపాధ్యాయులకు సిసియల్ మంజూరు చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ వినతి

**సూర్య జగిత్యాల**



సెలవు దినాల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్ మంజూరు చేయాలనీ టిఎస్ యూటీఫ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్‌కు వినతి పత్రం అందించారు. శనివారం కలెక్టరేట్ సమీకృత భవనంలో టిఎస్‌యూటీఫ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్‌ను పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు అభినందనలు తెలిజేశారు. రెండవ శనివారం, ఆదివారం సెలవులలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్ మంజూరు చేయాలనీ వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు డా.టి. శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీధర్, బల్ల సత్యనారాయణ, నరేష్, రవి కుమార్, నాగరాజు, తిరుపతి, జయంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,మాజీ మంత్రి, మాజీ జెడ్పి పర్సన్లను కలిసిన శివాజీ రైతు సంఘం నాయకులు

**సూర్య,రాయికల్**



జగిత్యాలలో స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంతని రాయికల్ పట్టణ శివాజీ రైతు గోనె కాపు రెడ్డి సంఘ న్నుతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వీరికి పూల గుచ్చం అందజేసి,శాలువాతో సన్మానించారు. శివాజీ గోనె కాపురెడ్డి సంఘం అభివృద్ధికి,స్మశాన వాటిక నిర్మాణానికి, ఫంక్షన్ హాల్ అభివృద్ధికి సహకరించాలని సంఘ సభ్యులు వీరిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజరెడ్డి, జిల్లాల గంగారెడ్డి,కుర్మ రాజేందర్రెడ్డి, దమ్మగంగా రెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి, కొయ్యడి రవీందర్ రెడ్డి, స్నుర జగన్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన కోరుట్ల పబ్లిక్ స్కూల్‌కి చెందిన విద్యార్థినులు

**సూర్య కోరుట్ల టౌన్**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈ నెల 12,13, 14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో నేషనల్ పూమ్సే రిఫరీ సెమినార్ మరియు డాన్ ప్రమోషన్ టెస్టులో కోరుట్ల పబ్లిక్ స్కూల్‌కి చెందిన పోగుల అమిత్యా, చిలివేరి అశ్విక విద్యార్థినిలు పాల్గొని అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి తైక్వాండో బ్లాక్ బెల్ట్‌ను ప్రముఖ సౌత్ కొరియన్ మాస్టర్ 'వాన్ యాంగ్ లీ' ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 8th డాన్ ఇంటర్నేషనల్ తైక్వాండో డైరెక్టర్ ఎట్ సౌత్ కొరియా ఎంబసీ మెంబర్ చేతుల మీదుగా స్వీకరించారని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.ఇంత చిన్న వయసులో అండర్ 17 విభాగంలో అత్యంత కష్టసాధ్యమైన తైక్వాండో బ్లాక్ బెల్ట్‌నీ సాధించడం చాలా గొప్ప విషయమని,విద్యార్థులను చదువుతో పాటుగా గేమ్స్,కల్చరల్ యాక్టివిటీస్ మరియు పిల్లలకు శారీరక దృఢత్వం,మానసికంగా ధైర్యాన్ని ఇచ్చే మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలను కూడా మా స్కూల్ ప్రోత్సహిస్తుందని ప్రిన్సిపల్ ఈ సందర్భంగా తెలిపారు.తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్లేయర్స్ అమిత్యా,అశ్వికలను కెపిఎస్ తైక్వాండో కోచ్ మాస్టర్,తైక్వాండో క్లబ్ ఫౌండర్ నావనంది రమేష్,తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి మరియు స్కూలు అధ్యాపక బృందం అభినందించారు.

## జిల్లా స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్‌కు విద్యార్థుల ఎంపిక

**సూర్య సారంగాపూర్**



ఈ నెల 30న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్‌కు సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుత రెడ్డి తెలిపారు.సారంగాపూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీలలో అర్పపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జుంజురు వర్ధిన్, ఎండబెట్ల గణేష్‌లు మండల స్థాయిలో మొదటి,ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు అచ్యుత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ముద్దం చంద్రశేఖర్‌ను విద్యార్థులను ఉపాధ్యాయులు రాజనర్సయ్య,మమత, జహీర్, జక్కుల రవి, మహేందర్, వేణుగోపాల్‌లు అభినందించారు.

## రాయికల్ మండల సర్పంచుల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.రాయికల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుల మాలోవత్ ప్రసాద్(ధావన్ పెల్లి), ప్రదానకార్యదర్శిగా తలారి నాగమణి (మైతాపూర్), ఉపాధ్యక్షులుగా వాకిటి గంగారెడ్డి (ధర్మాజీపేట్), సిరిపురం లక్ష్మి గంగాధర్ (అయోధ్య), భారతపు రాజేష్ (రాజనగర్), కోశాధికారిగా గుమ్మడి సంతోష్ (కుమ్మరిపెల్లి), సంయుక్త కార్యదర్శులుగా ఎంబారీ గౌతమి వెంకటేష్ (అల్లిపూర్), పరాచ శంకర్ (జగన్నాథ్ పూర్), నల్లల స్వామి (ఆలూరు), గౌరవ అధ్యక్షులుగా దిండిగాల గంగు రామస్వామి (వీరాపూర్),ప్రచార కార్యదర్శిగా నాగుల మానస సాయిరాజ్, కార్యావర్గసభ్యులుగా అన్ని గ్రామాల సర్పంచులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుర్రం భావన మహేందర్, ఆకుల అంజగౌడ్, బర్కం జయశ్రీ కృష్ణమూర్తి, కొత్తకొండ రోజా నవీన్, కోటే రాజేందర్, కోడిపెల్లి రాజవ్వ,బనవత్ వనిత రమేష్,లావుడ్య జ్యోతి సంతోష్,కుర్ర మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.





## కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సర్పంచులు వీరే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల 24 గ్రామపంచాయతీల ఉప సర్పంచ్ లు వీరే శ్రీరాంపూర్- గోలి సుధాకర్, గంగారం- మేడిఅశోక్ గౌడ్, పెగడపల్లి- పత్తి శ్రీనివాస్ రెడ్డి, అంకంపల్లి- తోట రాజ్ కుమార్, ఆరేపల్లి- లోమిటి రమ్య, ఆశన్నపల్లి- ఎరుకల మల్లయ్య, చిన్న రాతుపల్లి -జంగా అనిల్, ఇదు లాపూర్- నూనె హరీష్, ఇప్పలపల్లి- జిల్లాల సంధ్య, జాఫర్ ఖాన్ పెట్- తిప్పని శ్రావణి, కిష్టంపేట్- కడెం మహేష్ కుమార్, కునారం- బోడకుంట్ల తిరుపతి, లక్ష్మీపూర్- జంగిలి తిరుపతి, మడిపల్లి -తూడి భారతి, మడిపల్లి కాలనీ- నరెడ్ల మోహన్, మల్యాల- లోనే సదయ్య, మంగపేట- గూడెపు గోపాల్, మీర్జంపేట్- మూల శ్యామల, మోట్లపల్లి -బొమ్మెళ్ళ సుమలత, పందిళ్ళ- ధర్మల రవి, పెద్దంపేట్- పోతర వేన సంతోష్, పెద్దరాతుపల్లి -రోండ్ల విష్ణువర్ధన్, తారుపల్లి- ఆమి దాల స్వామి, వెన్నంపల్లి- జిన్న వెంకటరమణారెడ్డిలు ఉప సర్పంచ్‌లుగా ఎన్నికైన వారిలో ఉన్నారు.



## మానేరు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 203 కోట్లు మంజూరు

### - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృతజ్ఞతలు యువజన కాంగ్రెస్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ ద్వారా ?203 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ తెలిపారు.మంథని మండలంలోని ఆరెంద మీదుగా దామరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు, 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అలాగే ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామాల నుండి బ్రిడ్జి వరకు అటు వైపు దామరకుంట రోడ్డుకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల మంథని, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు కాళేశ్వ రం వెళ్లే దూరం సుమారు 25 కిలో మీటర్లు తగ్గుతుందని, కాళేశ్వరం టూరిజం అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం,



మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా సౌలభ్యం కలుగుతుందన్నారు.ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, దామరకుంట గ్రామాల ప్రజలకు రవాణా, వైద్య, విద్య రంగాల్లో గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని, పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య కనెక్టివిటీ మరింత పెరుగుతుందని అన్నారు.ఈ కీలక ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అలాగే రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పెద్దపల్లి జిల్లా ప్రజలు, మంథని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఇరికి మహేష్ పేర్కొన్నారు.

## సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జనవరి 19లోగా ఆన్ లైన్‌లో ధరఖాస్తు చేసి ఫిబ్రవరి 20 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం లో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు శనివారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు పేద మైనార్టీస్ విద్యార్థులు విదేశీ యూనివర్సిటీ లలో చదువుటకు ఇంజనీరింగ్‌లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పి.జి.లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2025 జూలై 1 నుండి 2025 డిసెంబర్ 31 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం మంజూరు కొరకై ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.ధరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని, www.telangana epass. cgg.gov.inలో జనవరి 19 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొని, సంబందిత సర్టిఫికెట్స్ మూడు జతల జిరాక్స్ ప్రతులతో ఫిబ్రవరి 20 తేది సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఆధ్వర్యంలో వేద వ్యాస పాఠశాల లో చెప్యాల అశ్విత రావు జన్మదిన సదర్భంగా తోటి విద్యార్థులు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వేద వ్యాస పాఠశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం చాలా సంతోషంగా



ఉందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ద్వారా చేపట్టిన మాజీ రాజ్య సభ్యులు జోగినిపల్లి సంతోష్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెప్యాల వెంకటేశ్వర్ రావు గుర్రం ద్వికర్ కోట సదయ్య మణివిక రావు స్వాతిక శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ టేకర్ పోస్టుకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మల్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంనందు ఓపెన్ కేటగిరిలో కేర్ టేకర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు. దరఖాస్తుదారులు ఏదైనా డిగ్రీతో పాటు బి.ఏడ్, లేదా డి.ఏడ్, అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తుల స్వీకరణ ఈనెల 21-12-2025 నుండి 23 వరకు స్వీకరించబడతాయని ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను తెలంగాణ మోడల్ స్కూల్ మల్యాల పాఠశాల ప్రిన్సిపాల్‌కు నేరుగా సంప్రదించాలని కోరారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పాలితం గ్రామంలో ఇండియా మిషన్ బేతేలు చర్చి పాస్టర్ కన్నూరి అశోక్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జన్మను, ఆయన ప్రేమ సంబంధమైన బోధలు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి ధర్మారం బొల్లి స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 31లోగా ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న దివ్యంగా విద్యార్థులు ప్రిమెట్రిక్ ఉపకార వేతనాల కోసం జనవరి 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాలరావు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ,పత్రం ఆధార్ కార్డు, 2 పాస్ సైజు ఫోటోలు (అంగ వైకల్యం కనిపించెటట్లు), వైద్య ధ్రువీకరణ పత్రం, ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆన్ లైన్‌లో http://telangana epass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకొని, ఆ దరఖాస్తు ప్రింట్‌తో పాఠశాల యొక్క ప్రభుత్వ గుర్తింపు పత్రం జత పరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు సమర్పించాలని, ఇతర వివరముల కోసం 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న తాసిల్దార్‌ను అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ముందంజలో ఉందని, ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# రాజకీయ జన్మనిచ్చిన హుజురాబాద్ రుణం తీర్చుకుంటా

## - బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటై కాంగ్రెస్‌ను ఓడించాయి - ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్

**సూర్య, హుజురాబాద్**

తనకు రాజకీయ జన్మనిచ్చిన హుజురాబాద్ గడ్డ రుణం తీర్చుకుంటానని, ఈ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి సేవలందించిన వారు కొంత మంది ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారని, కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్న వారిని కాపాడుకుంటానని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలు కుమ్ముక్కు రాజకీయాలు చేశాయని, ఈ కుట్ర వల్ల పలు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారని అన్నారు. నియోజకవర్గంలోని 107 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసిందని, బిజెపి ఎంపి బండి సంజయ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి ప్రయత్నించారని అన్నారు. అయినప్పటికి కాంగ్రెస్ సొంతంగా 30 సర్పంచులను గెలుచుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా నిధులు అందిస్తుందని అన్నారు.

**- ఎమ్మెల్సీ నిధులు హుజురాబాద్‌కే...**

తనకు రాజకీయ జన్మనిచ్చిన హుజురాబాద్ ప్రాంత రుణం తీర్చుకోవడానికి తన ఎమ్మెల్సీ నిధుల నుండి 80 శాతం నిధులను హుజురాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కేటాయిస్తానని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రాంత ప్రజల వైద్య అవసరాల కోసం సిఎంఆర్ఎఫ్ పనులు నిర్వర్తించడానికి ఇక్కడ ఒక వ్యక్తిని నియమించి సేవలందిస్తానని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ఇటీవల కాంగ్రెస్ రెబెల్ గా పోటీ చేసి గెలిచిన వారంతా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఇతర పార్టీల సర్పంచులు ఉన్నప్పటికి గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

**- ఎమ్మెల్సీ బల్మూరికి ఘన స్వాగతం...**

హుజురాబాద్ నియోజకవర్గం పర్యటనకు ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ శనివారం వచ్చిన సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన పలువురు ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. తిలకం దిద్ది, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ ఇమ్మడి దయాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి, అప్పాల రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన సైన్స్ కళాశాలలో క్రీడాశాల ప్రారంభం

## - క్రీడలతో శారీరక దృఢత్వం - ఉపకులపతి

**సూర్య, కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో క్రీడాశాలను ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం వస్తుందని, విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడిని జయించాలంటే క్రీడలను, ఆటలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని తద్వారా మానసిక ఉల్లాసం పెరిగి ఏకాగ్రతను పెంచుకోవడానికి దోహదం చేస్తాయని, అధ్యాపకులు కూడా ఆటలతో మేధస్సు పెంచుకోవచ్చని క్యారమ్స్,చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఆటల వల్ల ఆత్మ ధైర్యాన్ని పెంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా నిధుల కొరకు



ప్రతిపాదనలను పంపించామని, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే ఇండోర్ స్టేడియంని నిర్మిస్తామని తద్వారా విశ్వవిద్యాలయంలో క్రీడలకు అత్యున్నత స్థానమిస్తామని, అన్ని రకాల క్రీడలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విశ్వవిద్యాలయాన్ని క్రీడలలో కూడా ముందుండేలా తయారు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అధ్యాపకులతో టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్ ఆడారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. రమాకాంత్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.నజీముద్దీన్ మున్వర్, కోఆర్డినేటర్ డా.కృష్ణ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు డా. డి. సురేష్ కుమార్, డా. జెయంతి, డా.సరసిజ, డా.ప్రసాద్, డా.జోసెఫ్, డా.విజయకుమార్, డా. శ్రీవిద్య, కుతాడి శీను,సైన్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్.జె.డి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్జేడి కె.సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉన్నత పాఠశాలలో గల గణిత ల్యాబ్ ను బోధనా సామాగ్రిని విద్యార్థినీ, విద్యార్థుల కృత్యాలను (ఆక్టివిటీ) తయారు చేసిన టి.ఎల్.ఎం.(బోధన సామాగ్రిని) ప్రత్యేకంగా తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన గణిత బోధన సామాగ్రిని చూసి విద్యార్థుల ప్రతిభా పాఠవాలను ఆర్.జె.డి గుర్తించి అబ్బుర పోయారు.సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశ బోధన పరిశీలించారు. నెలవారీ విషయ ప్రణాళికలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విధిగా లైబ్రరీ ని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సూచన చేశారు. విధిగా ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు పఠించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.గణితం సబ్జెక్టులో ఖాన్ అకాడమీకి అనుగుణంగా విద్యా లక్ష్యాలను సాధించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికమైన ఆహారం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని తెలిపారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రత వాతావరణంలో ఉండే విధంగా చూడాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.రిజిస్టర్లు, రికార్డులు తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరుపై ఆర్.జె.డి. వరంగల్ కె.సత్యనారాయణ రెడ్డి సంతృప్తి చెందారు.

# గురుకులాలకు మెరుగైన వసతులు కల్పించాలి...

## - కంచర్ల రవి గౌడ్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో చదువుతున్న అనేక మంది విద్యార్థులు ఆహార విషబాధకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్ల కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఘటనలపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.వారు మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న వారంతా పేద, బలహీన వర్గాల పిల్లలేనని పిల్లల భద్రతపై ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేకపోవడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమని విమర్శించారు.గురుకులాలలో నిత్యం సంఘటనలు జరుగుతున్న విచారణ చేయకపోవడం ముఖ్యమంత్రి నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు. నేటి పరిస్థితుల్లో గురుకులాల కు పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు భయపడే స్థితి ఏర్పడిందంటే, ఆదుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించారు.



విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడకుండా గురుకులాల్లో భద్రత,నాణ్యమైన ఆహారం,మెరుగైన వసతులు కల్పించే బాధ్యతను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరెల్లి వినయ్ కుమార్,ఎస్ కె అప్రోచ్, హరీష్, సాయి తేజ, విష్ణు, భానుతేజ, వినయ్,శ్రీకర్,వేణు, పవన్, అనీష్, రిషికేష్, మనీశార్మ సిద్దార్థ్, సాయిరాం, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయూత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన రాయణవేణి రాజయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం వారి కుటుంబాన్ని నూతన వార్డు మెంబర్ కర్రె నాని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత - శ్రీనివాస్, దూలం సురేష్, రాయణవేణి తిరుపతి, శ్రీనివాస్, రాజేష్, సదయ్య, కుమార్, రమేష్, కనకయ్య, అభిలాష్, మల్లికార్జున్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రం అందుకున్న తాహసిల్దార్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ముందంజలో ఉందని, ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# మార్కెట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను పాలకవర్గం శనివారం ఆమోదించింది. చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అధ్యక్షతనలో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అభివృద్ధి పనులపై పాలకవర్గం తీర్మానం చేయడం జరిగినది జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో రైతులకు ఉపయోగపడే 9 లింకు రోడ్లను మార్కెట్ నిధులతో నిర్మించడానికి ప్రతిపాదనలను సమావేశం ఆమోదించింది. ఈ ప్రతిపాదనలను జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రభుత్వానికి అందించడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు సెక్రెటరీ రాజా సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచికి సన్మానం

**- విద్యార్థులు చిన్నప్పటి నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి**

**- రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి**

**సూర్య వీర్నపల్లి**




విద్యార్థులు చిన్నప్పుడే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, కష్ట పడాలని గర్జనపల్లి సర్పంచ్ రాకేష్ గౌడ్ అన్నారు.శనివారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి హాజరై మాట్లాడారు. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని అన్నారు.అంతకుముందు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఉన్న రాకేష్ గౌడ్ గ్రామ సర్పంచిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం రాకేష్ ను పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లాస్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల వెల్లువ



**సూర్య తిమ్మాపూర్**

మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సర్పంచుల్లో చాలా మంది కాంగ్రెస్ పార్టీ చేరేందుకు క్యూ కడుతున్నారు. రోజురోజూ చేరికల వెల్లువ కొనసాగుతున్నది. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు కొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన సర్పం చులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే శనివారం బెజ్జంకి మండలం బేగంపేట గ్రామ సర్పంచు ఏల విజయ-శ్రీనివాస్,ఉప సర్పంచ్ మధు, శంకరపట్నం మండలం ముత్తారం సర్పంచు మారవేణి రాజయ్య, తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్, మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డితోపాటు అనేక గ్రామాల వార్డు సభ్యులు గుంటుక అంజలి, మంద వికాస్, కొలిపాక రజిత, మంద కుమార్ తదితరులకు ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిం చారు.అలాగే ఇల్లంతకుంట మండలం అనం తారం, ఒబులాపురం, బెజ్జంకి మండలం తోటపల్లి, మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపలకల గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, గన్నేరు వరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, శ్రీగిర రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, వినోద్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్, శీలం నర్సయ్య, బుర్ర తిరుపతి, జనగం శంకర్, పిట్టల అంజయ్య, వరుణ్, రాజమహేందర్, అజయ్, లక్ష్మణ్,కొరిమి మల్లయ్య, కనకయ్య, బుర్ర అంజయ్య, నూనె రాజేందర్,ఇజిగిరి రాజమౌళి, కె.రామచంద్రయ్య, పంజాల రాజవీరు, కనకం రవీందర్, సుద్దాల రాజేందర్, పల్లె మహేష్, ఇజిగిరి శ్రీనివాస్, ఎం.సంతు, గాలి మల్లయ్య, మారవేణి కృష్ణ, మంద రామయ్య, మారవేణి శ్రీకాంత్, కనకం కుమార్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన వృక్షశాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విద్యార్థిని విద్యార్థులు శైవలాల సేకరణలో భాగంగా దిగువ మానేరు డ్యామ్‌ను వృక్ష శాస్త్ర విభాగధిపతి డా.సాయిని కిరణ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరి గింది. ఇందులో భాగంగా శైవలాల సేకరణ ఏ విధంగా చేయాలి, ఏ విధ ంగా భద్రపరచాలి, వాటి యొక్క ఆర్థిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ క్షేత్ర పర్యటన లక్ష్యాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అధ్యాపకులు డా. అభినేష్, డా.శివకుమార్ శైవలాల ఆవశ్యకతను వివరించడం జరిగింది. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా క్షేత్ర పర్యటన చేసినప్పుడే ఆచరణాత్మక జ్ఞాన సమూపార్జన, వాస్తవిక అనుభవాలను నేర్చుకోవచ్చని తెలియజేసారు. వృక్ష శాస్ర విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన దూడపాక శ్రీవేణి-రాజు ఇటీవల జరిగిన జీపీ ఎలక్షన్‌లో సర్పంచ్‌గా గెలుపొందారు. శనివారం వారు ఇల్లంతకుంటలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బల్మూరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ జడ శ్రీకాంత్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహా సభలకు నవోదయ టీచర్‌కు ఆహ్వానం

**సూర్య, చొప్పదండి**



ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఏపిలోని గుంటూరులో జనవరి 3,4,5 తేదీలలో జరిగే 3వ ప్రపంచ తెలుగు మహాసభ లు-2026 లో పాల్గొనాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి ఆర్ట్ టీచర్ గోకా నాగేశ్వర్రావు కు ఆహ్వానం అందినట్లు ప్రిన్సిపాల్ కె. బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ తెలుగు మహా సభలో చిత్రకళ ప్రదర్శనలో పాల్గొనేందుకు తమ విద్యాలయ టీచర్‌ను పరిషత్ ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు టీచర్‌కు అభినందనలు తెలిపారు.

## ఎన్నికల విధులకు గైర్హాజరైన 713 మందికి షోకాజ్ నోటీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలకు విధులు కేటాయించినప్పటికీ ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన 713 మంది ఉద్యోగులకు జిల్లా విద్యాధికారి, గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారి అశ్విని తానాజీ వాకడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ నెల 11, 14, 17 తేదీల్లో జరిగిన ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ ఆఫీసర్‌గా విధులు కేటాయించినప్పటికీ సంబంధిత ఉద్యోగులు విధులకు హాజరుకాలేదని, తద్వారా ఎన్నికల నిర్వహణకు అసౌకర్యం ఏర్పడిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సిసిఏ నియమాల ప్రకారం సదరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు.

## హుజురాబాద్ సింగిల్ విండో ప్రత్యేక అధికారిగా అక్బర్

**సూర్య, హుజురాబాద్**



పిఏసిఎస్ పాలకవర్గాలను ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో హుజురాబాద్ జూపాక సింగిల్ విండో ప్రత్యేక అధికారిగా ఎండి. జలాలుద్దీన్ అక్బర్ ను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతేకాక హుజురాబాద్ డివిజన్‌లోని సైదాపూర్, వెన్నంపల్లి, ధర్మారం లకు ప్రత్యేక అధికారిగా ఎం. శ్రీనివాస్, తాడికల్ ప్రత్యేక అధికారిగా వి. నిర్మల, తుమ్మనపల్లి ప్రత్యేక అధికారిగా జి. కావ్య, ఇల్లందకుంట, భోగంపాడు, మల్యాల సింగిల్ విండోల ప్రత్యేక అధికారిగా వి. అంజయ్య, జమ్మికుంట, వీణవంక, తనుగుల సింగిల్ విండోలా ప్రత్యేక అధికారిగా అరుణ, జ్యోతి, మెట్టుపల్లి, గద్దపాక సింగిల్ విండోలా ప్రత్యేక అధికారిగా కె. అశోక్ కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## మన్నెంపల్లిలో భీకర యుద్ధ సన్నివేశాన్ని తెలిపే శిల్పం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో కరణాల గడీల వద్ద ఉన్న పాలకేంద్రం ప్రాంగణంలో పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో చెట్లపొదలు శుభ్రం చేస్తుండగా ఒక వీరగల్లు శిల్పం బయట పడిందనీ, చరిత్ర పరిశోధకుడు "డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి" తెలిపారు. ఒకటిన్నర ఫీట్ల ఎత్తులోనే నల్లసరం బండపై శిల్పం అద్భుతంగా చెక్కబడింది.ఈ శిల్పంలో దిగువన ఒక సైనికుడు కుడి చేతిలో కత్తి, ఎడమ చేతిలో కళ్లెం పట్టుకుని గుర్రం ముందరి కాళ్ళతో శత్రు సైనికుడిని పడగొట్టగా, మరొక సైనికుడు ఏనుగుపై ఉన్నాడు. యుద్ధ సన్నివేశాన్ని తెలిపే గొప్ప శిల్పమని చెప్పవచ్చు. యుద్ధంలో మరణించిన వీరుడు స్వర్గస్తుడయ్యాడని తెలపడానికి పైన అసీనుడైన శిల్పం ఉంది.ఎన్నో నాటిదిగా ఉన్నది. శిల్ప శైలిని బట్టి వేములవాడ చాళుక్యుల కాలం నాటిదని తెలుస్తున్నది.ఎన్నో ఏళ్ళుగా పూజలు అందుకున్న ఈ శిల్పంను గ్రామస్తులు గుడి ప్రాంగణంలో నిలబెట్టాలని పరిశోధకుడు తెలిపారు.

## కోదాడ సీఐ,ఎస్సైపై హత్య కేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలి

**- మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు న్యాయవాది కనకం నరేష్**

**సూర్య-మానకొండూర్**



కోదడాలో దళిత యువకుడిని లాకప్ డెత్ చేసిన ఘటనలో రూరల్ సీఐ ప్రతాప్ లింగంను చిలుకూర్ ఎస్సై సురేష్ రెడ్డిని ఎస్పీ కారర్యాలయానికి అటాచ్ చేసినంత మాత్రన ఇటువంటి లాకప్ డెత్ లు ఆగిపోవని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, యువన్యాయవాది కనకం నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కర్ల రాజేష్ ను అక్రమంగా కస్టడిలోకి తీసుకొని నాలుగు రోజుల పాటుగా తీవ్రంగా నిర్బందించి,వేదింపులకు, చిత్రహింసలకు గురిచేసిన సంబంధిత అధికారులపై హత్యనేరంతో పాటుగా ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఆ ఘటనకు భాధ్యులైన సంబంధిత అధికారులను పూర్తిగా సర్వీస్ నుండి తోలగించాలన్నారు.మృతి చేందిన కర్ల రాజేష్ తల్లి కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రేవంత్ రెడ్డి సర్కాను కనకం నరేశ్ డిమాండ్ చేశారు.

## జమ్మికుంటలో ఎమ్మెల్సీ బల్మూరికి ఘన స్వాగతం

**సూర్య జమ్మికుంట**




హుజురాబాద్ పట్టణంతో పాటు జమ్మికుంట, ఇల్లందకుంటలో ఎమ్మె ల్సీ బల్మూరి వెంకట్‌కి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బాణాసంచాల పేల్చి స్వాగతం పలికారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కొత్తపల్లిలోని మహిళలు పలు సమస్యలు ఎమ్మెల్సీకి విన్నవించగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అక్కడి నుంచి బైక్ ర్యాలీతో ఇల్లందకుంటకు చేరుకున్నారు. అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకు లు, స్వామివారి చిత్రపటం ఎమ్మెల్సీకి అందించి, వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. అనంతరం ఇల్లంతకుంట కళ్యాణ మండపంలో శనివారం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ పత్తి కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి వీరేశలింగం,మాజీ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, మాజీ AMC చైర్మన్లు రాజేశ్వర్ రావు, పొనగంటి మల్లన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సారంగపాణి,మహిళా కార్యకర్తలు,మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య, చొప్పదండి**

రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం బూరుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో చొప్పదండి మండలానికి చెందిన గ్రామాల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లకు ఉపసర్పంచ్ లకు వార్డు మెంబర్లకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెలుబడ్డ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చారన్నారు. రానున్న రెండేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమమే అని,సర్పంచి ఎన్నికలలో ప్రజలు మరోసారి గులాబీ పార్టీ కి పట్టం కట్టారని, రాబోవు జెడ్పిటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెల్లాలని కార్యకర్తలకు సూచించారు. నూతన సర్పంచ్‌లు ప్రజలకు సుపరిపాలన అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు మామిడి రాజేశం, వడ్లూరు లక్ష్మి- భూమయ్య, చొక్కాల తిరుపతి నాయకులు మాచర్ల వినయ్ కుమార్, గుడిపాటి వెంకట రమణారెడ్డి, కోమల రాజేశం, మల్యాల మహేందర్ ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేయండి

## - పంచాయతీ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడం అభినందనీయం
## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే
## - అదనపు కలెక్టర్‌ను అభినందించిన ఎంపీడీవోలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎంపీడీవోలు పంచాయతీ ఎన్నికలు అందరూ కలిసి సమిష్టిగా బాధ్యత విధంగా పనిచేసే పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఎంపీడీవోలను పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా సమర్థవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు అదనపు కలెక్టర్ ను జెడ్పి సీఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు పూల బొకే అందించి అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు



ప్రశాంత వాతావరణంలో ఇక్కడ ఎలాంటి ఉద్రిక్త పరిస్థితి తలెత్తకుండా నిర్వహించడంలో ఆయా మండలాల ఎంపీడీవోలు కీలకంగా పని చేశారని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదల నుంచి కౌంటింగ్ పూర్తి వరకు చక్కగా పనిచేశారని అభినందించారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే విధంగా ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు ప్రత్యేకంగా కృషి చేయాలని సమస్యల పరిష్కారం లోను ముందుండాలని పేర్కొన్నారు. గ్రామాల్లో కొత్త సర్పంచ్లు ఎన్నికైన నేపథ్యంలో వారు తమరి దృష్టికి తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తరచు గ్రామాలను సందర్శిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అండగా నిలవాలని పేర్కొన్నారు.

### యూరియా బుకింగ్ యాప్ ద్వారా

# యూరియా కొనుగోలు చేయడం సులభతరం

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు.యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియ జేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోలివాడ గ్రామ శివారులో కనిపించిన పెద్దపులి

## - సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి - జిల్లా అటవీశాఖ అధికారి సిహెచ్.శివయ్య

**సూర్య-గోదావరిఖని:**

అంతర్గాం మండలం గోలివాడ గ్రామ శివారులోని పత్తి చేనులో శనివారం పెద్దపులిని చూసినట్లు ఒక మహిళ అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసు, ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకున్నారు. వారం రోజులుగా పెద్దపులి ఇక్కడి ఫారెస్ట్ అధికారులను ముప్పు తిప్పలు పెడుతోంది. శుక్రవారం మల్యాలపల్లి గ్రామ శివారులో మేకల మంద మీదికి దూసుకు రావడంతో వాటిని కాస్తున్న మహిళ అరుపులు పెట్టడంతో పులి వెనుతిరిగింది. అయితే శనివారం మల్యాలపల్లి గ్రామ శివారులోని పైపులైన్ల పై పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. ఇదిలా ఉండగా గోలివాడ గ్రామంలో పులిని పత్తి చేనులో చూసిన స్థలంలోకి అధికారులు వెళ్లి పరిశీలించగా అక్కడి భూమి గట్టిగా ఉండడంతో పులి పాదముద్రలు కనిపించలేదు. అంతర్గాం సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి సిహెచ్.శివయ్య కోరారు. పులి కనిపించిన విషయం తెలుసుకున్న వెంటనే శివయ్య గోలివాడ గ్రామాన్ని సందర్శించి



ప్రజలను అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల ప్రజలు పులికి ఎటువంటి హాని తలపెట్టవద్దని, పులి కదలికలు తెలిస్తే వెంటనే తమకు గానీ, పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఎఫ్ఓ వెంట అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సతీష్ కుమార్, అటవీశాఖ అధికారులు జి.కొమురయ్య, పి.దేవదాస్, సయ్యద్ రహమతుల్లా, ఎస్.మేఘరాజ్, ఆర్.వరప్రసాద్ తదితరులు ఉన్నారు.



# యాదవ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ల ను సన్మానించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలల పాటు అంకితభావంతో వాలంటీర్లుగా సేవలందించిన కే.స్వాతి, డి.సుజాత,జి. సరోజన,కె.రాజేంద్ర ప్రసాద్ లను శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువా కప్పి సన్మానించారు.యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేసిన ఈ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్య ఆరోగ్యశాఖ తరఫున అనుభవ ధృవీకరణ పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాదవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే విధంగా మరిన్ని వినూత్న కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగాలని,సామాజిక సేవలో ట్రస్ట్ భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.సామాజిక సేవకు అంకితమైన ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ,ట్రస్ట్ యొక్క భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జిగా జిల్లా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్సన్ ఇన్ చార్జిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఉన్న పాలకవర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కేడీసీసీబీ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు.

# ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెండ్.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముత్తారం ఎంపిడిఓ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం తిరుపతి విచారణ సమయంలో అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలిత కు అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రీన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి లలిత ఎంపీడీవో పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి లలిత నుంచి సహకారం లభించ లేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# జి.రామ్.జి బిల్లు ప్రతులను దగ్ధం చేసిన సిపిఎం

**సూర్య సిరిసిల్ల టౌన్**



వ్యవసాయ కార్మికులకు పేదలకు తీవ్రంగా నష్టం చేసే జి.రామ్.జి బిల్లును ఉపసంహరించు కోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో బిల్లు ప్రతులను దగ్ధం చేశారు.కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి.రామ్.జి ఉపాధి హామీ బిల్లును ప్రవేశపెట్టింది వ్యవసాయ కార్మికులకు,పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరిం చుకోవాలని సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలి పారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జి.రాం.జి పేరుతో బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికు లకు,పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు.పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటు వంటి బిల్లు అని 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని బిజెపి ప్రభుత్వం పార్లమెం టులో వాదించడం దుర్మార్గమ ని అన్నారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు.జి.రాం.జీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చే చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు.తక్షణమే జి.రామ్.జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్ చంద్ర,సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు,సిపిఎం నాయకులు నక్క దేవదాస్, ఎలిగేటి శ్రీనివాస్,బింగి సంపత్,స్వర్గం శేఖర్,సూరం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- మాజీ సర్పంచుల అధ్యక్షులు బొట్టు దేవయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్టు దేవయ్య డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే,ఎంపీలు మాజీలు అయిన తర్వాత వారికి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఐదేళ్లపాటు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన సర్పంచులకు ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు.గ్రామాల్ని అభివృద్ధి చేసిన సర్పంచ్లను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మాజీ ఎంపిటిసి, జడ్పిటిసి,సర్పంచుల సమస్యలను పరిష్కరిస్తామని వారికి నెల నెల గౌరవ వేతనం అందిస్తామని,ఇల్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేస్తామని,ఆరోగ్యశ్రీ పథకం కింద మోకాలు సర్జరీ చేయిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ సర్పంచుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ సర్పంచ్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య రాష్ట్ర కార్యదర్శి చందనగిరి గోపాల్ బుర్ర మల్లేశం గౌడ్ జిల్లా అధ్యక్షుడు మిరియాల కారు శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవుని నరసయ్య సుజాత,జిల్లా కార్యదర్శి మద్ది రామచంద్రం,జిల్లా నాయకులు బూరుగు మోహన్,పైతేరీ రాజమల్లయ్య తదితరు పాల్గొన్నారు

## సిరికొండ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామంలో శనివారం మ్యాదరవేని రామాంజనే యులు ఆధ్వర్యంలో అభయ హాస్పిటల్ కోరుట్ల వారిచే ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసిజి , సి బి పి వంటి పరీక్షలను 175 మందికి చేసినట్లు డాక్టరు శివ కృష్ణ తెలిపా రు.ఈ ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసిన డా: శివ కృష్ణ, మ్యాదరవేని రామాంజనేయులు లను గ్రామ నూతన సర్పంచి ముదాం రవి, గ్రామ అభివృద్ధి చైర్మన్ కండారి కిషన్ లు శాలువ తో సన్మానించారు. ..అనంత రం సర్పంచి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరా లు,పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనను అభినందిస్తు, మరొన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దొప్పల జలంధర్, గాండ్ల స్వామి,ఆకుల నర్సయ్య, చుక్క దేవరాజం, ప్రభురాజ్ కిషోర్, దివ్వి రాజు, ముజీబ్, బూదగుండ్ల పరమేశ్వర్,గాంధారి శ్రీని వాస్,మల్యాల శ్రీనివాస్, దులూరి శ్రీధర్, ముంజ నవీన్,ముంజ వెంక టేష్,నిమ్మ రాజు,,గడ్డం శేఖర్,పాలేపు హరీష్,అల్లే రాందాస్,గట్ల మహేష్, దొమ్మటి శ్రీధర్,పుప్పాల శంకర్,కోడిపెల్లి జ్యోతి బాబు,తెడ్డు జగదీష్, శనిగారపు ప్రశాంత్ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

**- సీఐ ప్రసాద్ రావు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు శనివారం సూచించారు.భారత ప్రభుత్వం, న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, సివిల్ వివాదా లు తదితర కేసులను పరస్పర అంగీకారంతో, త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ లోక్ అదాలత్ ప్రజలకు తక్షణ న్యాయం అందించే శాంతియుత పరిష్కార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇరు పక్షాలు సమ్మతితో సమస్యలను పరిష్కరించుకోవడం వల్ల న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసుల భారాన్ని కూడా తగ్గించవచ్చని వివరించారు.ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను సులభంగా పరిష్కరించుకోవాలని సీఐ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 23 న ఆర్బీఐ మీ డబ్బు - మీ హక్కు ప్రత్యేక శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో ఎల్ఐసి తదితర భీమా సంస్థల్లో క్లైమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లు, భీమా మొత్తాలు మన జిల్లాకు సంబంధించి 36 కోట్ల రూపాయలు ఉన్నట్లుగా ఆర్బీఐ నివేదిక తెలిపిందని, వాటిని తిరిగి పొందేందుకై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో "మీ డబ్బు – మీ హక్కు" అన్న నినాదంతో ఈనెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 23 వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా పరిధిలోని వివిధ బ్యాంకులు, ఎల్ఐసి తదితర భీమా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేసి క్లైమ్ చేయని డిపాజిట్లు, భీమా మొత్తాలపై పూర్తి సమాచారం అందిస్తామని తమకు లేదా కుటుంబ సభ్యులకు సంబంధించిన క్లైమ్ చేయని ఖాతాలు ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకునే అవకాశం ఉందని క్లైమ్ విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పదేళ్లకు పైబడి బ్యాంకుల్లో క్లైమ్ చేసుకోకుండా ఉన్న నిల్వ వివరాలు ఆర్బీఐ ఉద్గం వెబ్సైట్ లో పొందవచ్చని ఆయన అన్నారు. కావున జిల్లా లోని ప్రజలు తమ గుర్తింపు పత్రాలు, ఖాతా వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రమాణ స్వీకారం చేయకముందే కాలనీ వాసులకు సమస్యలు తీర్చడానికి వెంటనే స్పందించి సర్పంచ్


**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద బోరు ఇటీవల కరాబైంది. దీనితో పరిసరాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని తెలుసుకున్న నూతన సర్పంచ్ రాకేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయకముందే కాలనీ వాసులకు సమస్యలు తీర్చడానికి వెంటనే స్పందించి ఒకే రోజు రిపేర్ చేసి ప్రజలకు మంచినీటి సమస్యలు ఎదుర్కాకుండా చూశారు. ఈ సందర్భంగా మంచి మనసున్న సర్పంచ్ రాకేష్ గౌడ్ కు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజలో ప్రభుత్వ విప్ పూజలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజలో ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.భక్తులకు అయ్యప్ప సేవ సమితి నిర్వాహకులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పార్టీ నాయకులు ఉన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,రాయికల్**



ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోపి మాధవి,మాజీ సర్పంచ్ లు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ముల రాధ ఆదిరెడ్డి,చింతలపెల్లి గంగారెడ్డి,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, మండ రమేష్,జకిలేటి హరీష్,ఏనుగంటి రవి,బాపురపు రాజీవ్ పాల్గొన్నారు.

## ఒకే నెంబర్ తో రెండు వాహనాలు

**- సీజ్ చేసిన అధికారులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో ఒకే నెంబర్ తో తిరుగుతున్న రెండు వాహనాలను పక్కా సమాచారంతో గుర్తించి సీజ్ చేసినట్లు రవాణాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలో బస్ డిపో ప్రాంతంలో తిరుగుతున్న రెండు వాహనాలను పట్టుకున్న అధికారులు వాటి పత్రాలను పరిశీలించారు. ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే నెంబర్ తో రెండు వాహనాలను తిప్పుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇక్కడ ఏఎంవిఐ లు అభిలాష్, రియాజ్, కానిస్టేబుల్ రవి, హెూంగార్డులు అశోక్, సునీల్ లు ఉన్నారు.

## సహకార సంఘం పర్సన్ ఇన్చార్జిగా పలకల సురేందర్ రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చా ర్జి అధికారిగా శనివారం మంథని ఇన్స్పెక్టర్ పలకల సుఖేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ మరియు రిజిస్టర్ ఆదేశాల మేరకు పదవీ బాధ్యతలను స్వీకరించినట్లు సురేందర్ రెడ్డి తెలిపారు.

# క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల సెటిల్‌మెంట్ కోసం ప్రత్యేక ప్రచారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

క్లైమ్ చేయని ప్రత్యేక ఆర్థిక ఆస్తుల సెటిల్మెంట్ కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమం మీ డబ్బు – మీ హక్కు" నినాదంతో అనే నినాదంతో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని సమావేశం మందిరం లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రత్యేక అవగాహన , సేవల శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం అక్టోబర్ 1 2025 నుండి డిసెంబర్ 31.2025 వరకు జాతీయ స్థాయి ప్రచారం నిర్వహించబడుతోందనీ "మీ డబ్బు – మీ హక్కు" అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రచారం ద్వారా, పౌరులు




తమకు చెందవలసిన అన్ క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు,మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా రాబడులు మొదలైన ఆర్థిక ఆస్తులను తిరిగి క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్‌క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై హక్కు కలిగిన వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను సంప్రదించి తమ నిధులను తిరిగి క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆర్బిఐ ఆధ్వర్యంలోని యు డి జి ఏ ఎం పోర్టల్ ను వినియోగించి అన్‌క్లెయిమ్ డిపాజిట్ల వివరాలను తెలుసుకొని సులభంగా సెటిల్‌మెంట్ పొందవచ్చని తెలిపారు. ప్రత్యేక ప్రచారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో S. ప్రవీణ్ కుమార్, డి డి ఎం నాబార్డ్ అనుపమ, జిఎం – ఎన్ డి సి సి బ్యాంక్, మనీష్ సైనీ, డి ఎం కెనరా బ్యాంక్, J. చంద్రశేఖర్, ఎల్ డి ఎం– కామారెడ్డి, అలాగే ఎస్బిఐ ఎస్ ఎల్ బి సి తెలంగాణ తరఫున డిఎంవరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. శిబిరంలో నాబార్డు, ఎస్ఎల్‌బీసీ, ఎల్ఐసీ, వివిధ బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పాల్గొన్న సంస్థలు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు ప్రత్యక్ష సేవలు అందించాయి. ఈ సందర్భంగా నిజమైన హక్కుదారులకు సెటిల్‌మెంట్ లెటర్లు కూడా జారీ చేయబడ్డాయి.

## జైనసొసైటీ లో జరిగిన కుంభకోణంలో సూత్రధారులను కాపాడుతున్నదెవరు

**- తాజా మాజీ డిసిఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి**

**సూర్య ధర్మపురి**



సన్నవడ్లను రైతుల నుంచి సేకరించి దొడ్డు వడ్లు కొనుగోలు చేసినట్లుగా 25 శాతం అదనంగా ట్రాక్ షీట్ లో నమోదు చేశారని తాజా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం ధర్మపురి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైన సొసైటీ లో జరిగిన కుంభకోణంలో సూత్రాదారులను కాపాడుతున్నది ఎవరని ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ బిఎస్ లత విచారణ జరిపి జైన పిఎసిఎస్ సిఈఓ ను సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. ధర్మారం కు చెందిన ఓ మిల్లర్ కలెక్టర్ కు నేరుగా పిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ జైన పిఎసిఎస్ చైర్మెన్ ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమో తెలుపాలన్నారు. సూత్రధారులపై ఇప్పటివరకు పోలీస్ లు కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ సూత్రధారులపై తగిన చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, ఒడ్నాల మల్లేశం, చిలువేరి శ్యాంసుం దర్, అనంతుల లక్ష్మణ్, వేముల నరేష్, అయ్యోరి వేణుగోపాల్, రంజిత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లో యూరియా బుకింగ్

**- ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన**

**సూర్య మల్లాపూర్**



రైతులు ఎరువుల దుకాణాల వద్ద క్యూ లైన్ లలో నిలబడాల్సిన అవసరం లేకుండా ఇంటినుండే ఆన్లైన్ లో యూరియా బుకింగ్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య తెలిపారు. మండలంలోని గుండంపల్లి గ్రామంలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండీ "ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని, తమ మొబైల్ నంబర్ ఆధారంగా ఒటిపి ద్వారా రిజిస్టర్ కావ చ్చని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్బుక్ వివరాలు, పంట వివరాలు యాప్లో నమోదు చేయాలని తమ విస్తీర్ణం మేరకు యూరియా దరఖాస్తు చేసుకొని సమీపంలోని డీలర్ దుకాణంలో లభ్యత ఆధారంగా సులభంగా యూరియాను పొందవచ్చని వివరించారు. ఎరువుల డీలర్లు యూరియా అమ్మకాలు కేవలం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. సలహా సూచనలకు రైతులు స్థానిక ఏఈవో లను సంప్రదించాలని అన్నారు.

## గ్రామంలో కుటుంబ దత్తత కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామం యందు రామ గుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2024 వ (రెండవ సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) చేపట్టడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గుండారం గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగి ంది. వైద్యవిద్యార్థులు తాము దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య సమాచారం, కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించడం జరిగింది. కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షుణంగా పరిశీలించారు. ఈ సర్వే కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ పోచాలు పర్యవేక్షించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినవ్–ట్యూటర్, ఎడ్యుకేటర్ టి. నాగరాజు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మా, పేరపల్లి సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సంగీత, సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లోని ఆర్ ఆర్ ఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ ధ్యాన గురువు చింత అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మెడిటేషన్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నూతన సర్పంచ్ కు సన్మానం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త లో నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ జిన్న అనూష అనిల్ ను,పాలకవర్గాన్ని ముదిరాజు సంఘం శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్నా అనిల్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అపోహలు వీడండి...నేత్రదానంకు ముందుకు రండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాదించడానికి అందరూ ముందుకు రావాలని సదాశివ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుండ చంద్రమౌళి నేత్రాలను దానం చేసిన సందర్భంగా శనివారం నిర్వహించే 12వ రోజు సంతాప సభ కార్యక్రమంలో చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సన్మాన పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , లైన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జెడ్పీటిసి గంట వెంకటరమణారెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, మెంబర్ నూక రమేష్, మృతుడి కుటుంబ సభ్యులు గుండా శ్రీధర్, భారతమ్మ, కూతురు, అల్లుడు, కోడలు, మనుమలు, మనవరాలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలకు శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్వహించబడుతున్న పవిత్ర ధనుర్మాస ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఈనెల 23వ తేది మంగళవారం ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరవుతున్నట్లు సీతారామచంద్రస్వామి దేవాలయం, వికాస తరంగిణి కమిటి నిర్వాహకులు తెలిపారు. మంగళవారం రాత్రి హుజురాబాద్ లో శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి బస చేస్తారని, ఈనెల 24వ తేది బుధవారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరుగనున్న ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొని భక్తులతో ఉదయం కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. పవిత్ర ధార్మిక కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి దివ్య అనుగ్రహం పొందాలని వారు తెలిపారు.

## లేగ దూడపై చిరుత దాడి

**-భయందోలనలో గ్రామస్తులు**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామ శివారులో శనివారం చిరుత లేగ దూడపై దాడి చేసి లేగ దూడను చంపేసిందని గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఈవిదంగా ఉన్నాయి గ్రామానికి చెందిన గొల్ల మల్లేష్ పొలం దెగ్గర కట్టేసిన లేగ దూడపై అర్ధ రాత్రి సమయంలో చిరుత దాడికి పాల్పాడిందన్నారు.తెల్లవారు జామున రైతు పొలం దెగ్గరికి వెళ్లి చూడగా లేగ దూడ చనిపోయి ఉందన్నారు.చిరుత లెగ దూడపై దాడి చేసి చంపేసిందని గ్రహించిన మల్లేష్, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థాలానికి చేరుకొని లేగ దూడ మరణానికి గల కారణాలను తెలుసుకొన్నారు.గ్రామంలో ప్రజలు పొలాల వద్దకు వెళ్లాలన్న జంకుతున్నారు.ఫారెస్ట్ అధికారులు చిరుతను పట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వారిని కోరారు.

## ఈనెల 22న ఫుడ్ సేఫ్టీపై రెజిస్ట్రేషన్, లైసెన్స్ మేళ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ నెల 22 సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రూమ్.నెంబర్ 25,లో 11.00 AM రిజిస్ట్రేషన్, లైసెన్స్ మేళను నిర్వహించనున్నట్లు ఫుడ్ సేఫ్టీ డేసిగ్నేటేడ్ ఆఫీసర్ శిరీష తెలిపారు . ప్రతి ఆహార వ్యాపార నిర్వహకుడు లైసెన్స్ లేకపోతే సదరు పత్రాలు సమర్పించి లైసెన్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె కోరారు. లైసెన్స్ రిజిస్ట్రేషన్ లేని వారికి రూ.5 లక్షల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని చెప్పారు. కావున ప్రతి ఆహార వ్యాపార నిర్వాహకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబాకు నివాళులు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిక సంఘం ఆధ్వర్యంలో మహారాజ్ సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పోలాస నరేందర్ లు సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ మహారాజ్ సంత్ గాడ్గే బాబా గొప్ప సంఘ సంస్కర్త అని, రజక కులంలో పుట్టిన సంత్ గాడ్గే బాబా ఆ కులానికే కాకుండా యావత్ బీసీ కులానికి గర్వకారణమని కొనియాడారు. మహారాష్ట్ర ప్రభుత్వం తన పేరున విశ్వవిద్యాలయాన్ని, పోస్టల్ స్టాంపుల వంటి



ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం ఆయన గొప్పతనమని నిదర్శనం అని గుర్తు చేశారు. తదనంతరం పోలాస నరేందర్ మాట్లాడుతూ మహారాజ్ సంత్ గొడ్గే బాబా మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో జన్మించారని, సుచి,శుభ్రత చేస్తూ,దైవ భక్తికి సంబంధించిన సంకీర్తనలతో,ప్రజలను చైతన్య పరుస్తూ,రోడ్లను శుభ్రపరుస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని తెలిపారు. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ఆదర్శాలను ప్రభుత్వాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం రూరల్ మండల అధ్యక్షులు లింగంపల్లి దేవయ్య మాట్లాడుతూ మహారాజ్ సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి బీసీ సాధికారిత సంఘము ఆధ్వర్యంలో జరుపుకోవడం, ఇట్టి కార్యక్రమంలో రాజకులే కాకుండా అన్ని బీసీ కులాల ప్రజలు స్మరించుకోవడం సంత్ గాడ్గే బాబాను స్మరించుకోవడం సంతోష దాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మండ్లు, బుర్ర దశగౌడ్, కోరుధాల తిరుపతి, కుంభం రవీందర్, చేను హేలపతి, ముద్రకొల నర్సయ్య, మొగిలి అంజయ్య, ఎల్ తిరుపతి, ఎన్ నర్సయ్య, కె శ్రీనివాస్, పోలాస చిరంజీవి, కనపర్తి ప్రభాకర్, ఆన్నారపు దేవయ్య, బుర్ర లక్ష్మిరాజం, ఒడ్డేర జంపన్న, అర్బన్ కాలని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయ భూములు అంజన్న కే చెందాలి

**- విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ రాధాకృష్ణ రెడ్డి డిమాండ్**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయం భూములు ఆంజనేయ స్వామికే చెందాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంత కాలంగా ఫారెస్ట్ అధికారులు దేవాలయ భూములనీ మార్కింగ్ చేశారని, ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ దేవాలయం ఈవో అనుమతి లేకుండా భూములు చుట్టూ మార్కింగ్ చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం యాగండ్ల లక్ష్మీనారాయణ, ముదిగంటి రాజారెడ్డి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ లు కొండగట్టు ఆంజనేస్వామి ఆలయం ముందు ఆలయ భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టగా కరీంనగర్ నుండి రాధాకృష్ణ రెడ్డి హాజరయ్యారు.ఆ భూములన్ని దేవాలయానికి చెందాలని, అదేవిధంగా కొండ చుట్టూ గిరి ప్రదర్శన చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం క్షమించారానిదన్నారు. హిందువులను హేళన చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ రెడ్డి అధికారులను కోరారు. అనుమతి లేకుండా హద్దులు పెట్టినటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఏవైతే ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములు దేవాలయాలకు చెందే విధంగా చూడాలన్నారు. అలా చేయకపోతే ఈ దీక్షను రాష్ట్రవ్యాప్తంగా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాభావం పెంచుకోవాలి

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రేపటి పౌరులైన విద్యార్థులు విద్యను అభ్యసించే కాలంలోనే సేవాభావం పెంచుకోవాలని, అప్పుడే ఉత్తమ పౌరులుగా మారుతారని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తుమ్మనపల్లి గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన ఇలాంటి శిబిరాల వల్ల తెలుస్తుందని అన్నారు. చదువు అంటే పుస్తకాలులోనే ఉండేది కాదని సమాజం ద్వారా కొంత విద్యార్థులకు అవగతం అవుతుందని అన్నారు. సేవా భావం ఉన్న విద్యార్థులు ఉంటే ఆ దేశం గొప్పదవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే సుగుణ, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ సంజీవరెడ్డి, అధ్యాపకులు మురళీమోహన్ విజయేందర్ రెడ్డి, రాజేశం తులసీదాస్ రహీముద్దీన్ సుహాసిని రజిని కార్యదర్శి సుమన్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## మాతా శిశు హాస్పిటల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..

**- ఏసుక్రీస్తు లోక రక్షకుడు - సూపరిండెండెంట్ డాక్టర్ కే శ్రీధర్.**




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏసుక్రీస్తు ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాప పరిహారం కోసం తనకు తాను తగ్గించుకొని సిలువలో మరణం పొంది మూడు దినముల తర్వాత సజీవుడుగా లేచాడని పేర్కొన్నారు. అంతేకాకుండా స్వేచ్ఛ, సమానత్వం, ప్రేమ,కరుణ, దయా,జాలి కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన శిష్యులతో బోధించారని అదేవిధంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు పేర్కొన్నారని, అంతేకాకుండా క్రిస్మస్ ఒకదేశానికి ప్రాంతానికి, కుల, వర్గాలకు చెందింది కాదని క్రిస్మస్ పండుగ ప్రపంచ దేశాల ప్రజలందరూ చేసుకునే వేడుక అని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటారని డాక్టర్ కే శ్రీధర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ విజయ్ కుమార్, డాక్టర్లు రవీందర్, వినయ్, ప్రవళిక,అనూష రెడ్డి, హెడ్ స్టాఫ్ నర్స్ వాసంతి, భారతి,రుద్రమదేవి, శ్వేత శైలజ, సరస్వతి, స్వప్న,సౌజన్య,శ్రీలక్ష్మి,అనిత, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఫిర్యాదుతో వ్యక్తిపై కేసు నమోదు

**- ఎస్సై రమాకాంత్..**

**సూర్య బోయినపల్లి..**



మండలం మాన్వాడ గ్రామానికి చెందిన నిందితుడు తాల్లపెల్లి చంద్రయ్య తండ్రి దుర్గయ్య ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా సుమారు 11 ట్రాక్టర్ లోడ్ ల ఇసుకను తన స్వంత భూమిలో అక్రమంగా నిల్వ చేసుకున్నాడని బోయినపల్లి తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్. రమాకాంత్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్న యువకులు

**సూర్య మల్లాపూర్**



మండలంలో అన్యమత ప్రచారం చేస్తున్న కొందరిని బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ యువకులు శనివారం అడ్డుకున్నారు. మండల కేంద్రంతో పాటు పాతదామరాజ్ పల్లి లో అన్యమత ప్రచారం చేసేందుకు కొందరు వాహనాల్లో తిరుగుతుండగా యువకులు అడ్డుకున్నారు. అమాయకులకు ఎర వేస్తూ మత మార్పిడి కావలని ప్రచారం నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దింతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సంఘటన స్థలానికి పోలిసులు చేరుకుని వాహనాలను అక్కడి నుండి పంపించటంతో గొడవ సద్దుమణిగింది.

## వృద్ధులపై వాణి విద్యాలయం విద్యార్థుల ఆప్యాయత

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం వాణి విద్యాలయం విద్యార్థులు సందర్శించారు. ఆశ్రమంలో నివసిస్తున్న సుమారు 50 మంది వృద్ధులతో విద్యార్థులు మమేకమై సమయం గడిపి వారి మనసులను హత్తుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల తరఫున సుమారు రూ.10 వేల విలువైన దుస్తులను వృద్ధులకు బహుమతులుగా అందజేశారు. వృద్ధులకు అవసరమైన బట్టలను పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, ప్రతిభా ప్రదర్శనలు వృద్ధులను విశేషంగా అలరించాయి. విద్యార్థుల ప్రదర్శనలు వృద్ధుల చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చి భావోద్వేగానికి గురిచేశాయి. విద్యార్థుల ఆప్యాయత, సేవాభావానికి వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆశ్రమంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమానికి వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకులు విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పాటవ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు, తెలంగాణ గణిత ఫోరమ్-పెద్దపల్లి జిల్లా సూచనల మేరకు రామగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు( ప్రతి పాఠశాల నుండి 3 విద్యార్థుల చొప్పున) మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండల విద్యాధికారి కొమురయ్య హాజరై పర్యవేక్షించారు. ఈ పోటీలకు 16 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో ముగ్గురు విజేతలుగా నిలిచారు. మొదటి స్థానం ఏ.హాసిని, రెండో స్థానం సిహెచ్.చంద్రకాంత్, మూడవ స్థానం బి.రాఘవేంద్రస్వామి లు నిలిచారు. వీరందరికి మండల విద్యాధికారి కొమురయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, సత్యనారాయణ, రవీందర్, నరేష్ రెడ్డి, శ్రీధర్, స్వరూప, లిల్లీ రాణి, కవిత, సిఆర్ పి శ్రీనివాస్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**కొడిమ్యాల సూర్య**

రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన జాతీయ పోటీల్లో ఆదర్శ పాఠశాల కొడిమ్యాలకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, కలరింగ్, కార్టూన్, గ్రీటింగ్ కార్డ్ తయారీ, కెరికేచర్ తదితర పోటీలలో అరెల్లి శ్రీతేజ జాతీయ స్థాయిలో నాలుగవ స్థానం సంపాదించి ఆర్ట్ కిట్ గెలుపొందగా, అడ్లూరి అనుశృతికి ఆర్ట్ మెరిట్ అవార్డు లభించింది. వివిధ అంశాల్లో పదిహేను బంగారు, పది వెండి,పన్నెండు కంచు పతకాలతో పాటు ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ బి లావణ్య అభినందించారు.పాఠశాల ఉపాధ్యాయుడు సత్యానందం కు ప్రత్యేక బహుమతి లభించింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పతకాలు గెలుచుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో గెలుపొంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య తో పాటు గైడ్ టీచర్ జి.వి. రమణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, మల్లేశం, రాజేశం, మహేందర్,సత్యానందం,అనూప్ రెడ్డి భాగ్యలక్ష్మి,శిరీష, శరణ్య, ప్రమోద,రోహిణి, సుధారాణి,సౌజన్య, అంజలి విద్యార్థులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మోసానికి గురైతే 1930లో ఫిర్యాదు చేయండి - చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

సైబర్ నేరాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ 6 వరాల కార్యక్రమంలో భాగంగా శనివారం మండ ల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్‌లో 'పైసా పైలం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సైబర్ నేరాలను నివారించడమే తమ లక్ష్యం అన్నారు. బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, లోన్ మోసాలు, ప్రకటనల




మోసాలు ఆన్లైన్ భద్రతల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతకాలంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువగా వాడుతున్నారని, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం ఆధార్, పాన్కార్డు ఇతర వివరాలు తెలుపవద్దని అన్నారు. కార్యక్రమం ద్వారా నేర్చుకున్న ప్రతి ఒక్కరూ మిగతా వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కి కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి. విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# CEIR పోర్టల్ ద్వారా 60 మొబైల్ ఫోన్ల రికవరీ

**- రికవరీ చేసిన ఫోన్ల విలువ సుమారు రూ. 10 లక్షలు - బాధితులకు ఫోన్లను అందజేసిన కరీంనగర్ టౌన్ ఏసీపీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, గల్లంతైన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో కరీంనగర్ టౌన్ డివిజన్ పోలీసులు విశేష విజయాన్ని సాధించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, టౌన్ ఏసీపీ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తున్న ప్రత్యేక బృందాలు CEIR (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా తాజాగా 60 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి అంచనా విలువ సుమారు రూ. 10 లక్షలు. కరీంనగర్-I, II, III టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు



నిరంతరం నిఘా ఉంచి, టెక్నికల్ అనాలిసిస్ ద్వారా ఈ ఫోన్లను గుర్తించాయి. రికవరీ చేసిన ఫోన్ల యజమానులను పిలిపించి, తగిన ఆధారాలను పరిశీలించిన అనంతరం వారికి మొబైల్ ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ టౌన్ ఏసీపీ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదుతో పాటు స్వయంగా లేదా పోలీసుల సాయంతో www. ceir.gov.in పోర్టల్‌లో మొబైల్ వివరాలను నమోదు చేయాలి. దీనివల్ల ఫోన్ దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయడంతో పాటు, తిరిగి రికవరీ చేసే అవకాశం పెరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఆస్తులను కాపాడటంలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశాడు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాను కనపర్తి గ్రామ సర్పంచ్‌గా బిజెపి బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేశానని, నాకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, డాక్టర్ నరసింహ రాజు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. మా గ్రామానికి ఈటల రాజేందర్ వస్తే ఫలితం వేరేలా వుండేదని, ఈటల రాజేందర్ ప్రచారానికి వస్తే నీకు పార్టీ నుండి ఎలాంటి సహకారం వుండదని, నీవు



ఈటల రాజేందర్ ప్రోగ్రాం క్యాన్సల్ చేసుకుంటే నీకు ఖర్చు మొత్తం పెట్టుకుంటామని, నీకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షుడు నరేష్ లు చివరకు తనను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. నన్ను ఒక్కడినే కాదు మండలంలోని అనేక మంది బిజెపి సర్పంచ్ అభ్యర్థులను వారు ఇలానే మోసం చేశారని ఆరోపించారు. ఇలాంటి వారి నాయకత్వంలో పని చేయడం ఇష్టం లేక తన పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికైన బిజెపి రాష్ట్ర నాయకత్వం కలుగజేసుకొని పార్టీని బ్రతికించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా రెండు పర్యాయాలు ఇలాగే జరిగిందని, ఇలాంటి సంఘటనలు ఎవరికి జరగకుండా చూసుకోవాలని పార్టీ అధిష్టానాన్ని కోరడం జరుగుతుందని ఆయన అన్నారు. ఒక్కసారి కాదు గతంలో కూడా ఇలా చేయడం వల్లనే నేను ఓడిపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుచేత వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ వెంకట్‌ను సత్కరించిన మడిపల్లి కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**

ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచుల సన్మానోత్సవ కార్య కార్యక్రమం శనివారం రోజున ఇల్లందకుంట అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారాముల చంద్ర స్వాముల వారి మండపంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బల్మూరి వెంకట్‌ను జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, గంగారపు రఘుబాబు, అంబాల రాజు, చెన్నబోయిన రమేష్, ఒగ్గు కుమారస్వామి నాగపూరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై గాయపడిన రామచిలుకకు ప్రాణదానం చేసిన ఫోటోగ్రాఫర్

**సూర్య కరీంనగర్**



ఫోటోగ్రఫీ కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో బైక్‌ను ఢీకొని రోడ్డుపై పడి ప్రాణాలతో కొట్టుమిట్లాడుతున్న రామచిలుకను గమనించిన ఫోటోగ్రాఫర్ బండారి వెంకటేష్ మానవతా దృక్పథంతో స్పందించారు. వెంటనే తన బైక్‌ను ఆపి, ఆ గాయపడిన రామచిలుకను సురక్షితంగా తీసుకొని కరీంనగర్ జిల్లా పశు వైద్యశాలకు తరలించి చికిత్స కోసం అప్పగించారు. వెంటనే స్పందించి ఓ మూగజీవి ప్రాణాలను కాపాడేందుకు చేసిన ఈ ప్రయత్నం అందరి ప్రశంసలకు పాత్రమైంది. బండారి వెంకటేష్ చూపిన దయ, బాధ్యతాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# హుండీ లెక్కింపు

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామం లో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము (దొంగ మల్లన్న) షష్టి ఏడు వారాలు జాతర ఉత్సవాల సందర్భంగా హుండీ లెక్కించారు. 23,08,733-00 రూపాయలు,మిశ్రమ బంగారం: 7 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి: 550 గ్రాములు మరియు వివిధ సేవా టికెట్ల ద్వారా రూ లు: 7,08,720-00 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, EO ముద్దం విక్రమ్, పూజారి రాజేందర్, SI M.కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ముత్యాల స్వామి, లంబ లస్మయ్య, మద్దెల జగన్ దేవాదాయ శాఖ సిబ్బంది, శివ కేశవ్, రవీందర్, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, లక్ష్మీపూర్ బ్రాంచ్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా కుంటేల్లి నాగరాజు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల సర్పంచుల ఫోరమ్ కన్వీనర్గా కుంటేల్లి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా అజ్మీరా జయరాం(బిజెపి) ,ప్రధాన కార్యదర్శిగా గుండ వెంకటేష్ గౌడ్(బిఆర్ఎస్)ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గ్రామాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఫోరమ్ను బలోపేతం చేస్తూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. సర్పంచుల హక్కుల సాధనకు సమిష్టి పోరాటం కొనసాగిస్తామని నూతన కన్వీనర్ కుంటేల్లి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ, మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుదల

**- హెచ్ఎం కాట్నపల్లి స్వామిరెడ్డి**

**సూర్య ఇల్లంతకుంట**

విద్యార్థులు సమతుల ఆహారాన్ని తీసుకుంటే శారీరక,మానసిక ఆరోగ్యంగా ఎదుగుదలకు సాధ్యం అవుతుందని వెల్జిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాట్నపల్లి స్వామిరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని వెల్జిపూర్ ఉన్నత పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్‌ను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం అలవాట్లు కల్గి వుండాలని, జంక్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారు. ఏడవ తరగతి చదువుతున్న గాండ్ల జాహ్నవికి ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి రేగుల సాత్వీక్, తృతీయ బహుమతి కముటం నందినిలు సాధించగా వారికి ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా బహుమతిలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బయోసైన్స్ ఉపాధ్యాయురాలు సి హెచ్ అరుణ దేవి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,అనురాధ,పిఏస్ హెచ్ ఎం అన్నపూర్ణ, విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

# మోదీ ,అమిత్ షా కి గాంధీ పేరు పలకడం అంటె భయం

**- దేశ ప్రజల గుండెల్లో గాంధీ పేరు చిరస్మరణీయం - మహాత్మా గాంధీ పేరు ప్రజల హృదయాల్లో నుంచి చెరుపలేరు**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి సురేష్ గండికోట**

**సూర్య, కరీంనగర్**

ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్' గా కేంద్ర ప్రభుత్వం మార్చడాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట తీవ్రంగా ఖండించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని అతను ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా పథకం నుంచి%జూ%./ మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని అతను తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని.. గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదులపై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు




ఈ చట్టం ప్రతీక అని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో అసంఘటిత కార్మికుల వేతనాల భారాన్ని దాదాపుగా కేంద్రమే భరిస్తుండగా, కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని ప్రతిపాదించారు. దీనివల్ల పేద రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, వేతనాల చెల్లింపులో జాప్యం జరిగి పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కేంద్రం తీసుకుంటున్న ఈ విధానం గ్రామీణ పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు.కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని , గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి భద్రత కల్పించే ఈ కీలకమైన పథకాన్ని కొనసాగించాలని అతను డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని అతను సూచించారు.

# అసత్యప్రచారంతో కాంగ్రెస్ను బలహీనపర్చలేరు.

**- అభివృద్ధి పనులు ప్రతిపక్షాలకు కనిపించడంలేదా? - హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆగ్రహం.**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలను సాకుగా చూపుతూ కాంగ్రెస్ బలహీనపడిందని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.చిగురుమామిడి మండలంలో విపక్షం కంటే అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకున్న విషయాన్ని మార్చిపోవద్దని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చిగురుమామిడి మండలం నుంచే మంత్రి పొన్నం ప్రభాకర్కు ప్రజలు భారీ మెజార్టీ అందించారని,గ్రామ స్థాయి ఎన్నికల్లో స్థానిక అంశాలు, వ్యక్తిగత సంబంధాలు ప్రభావం చూపుతాయని, వాటిని రాజకీయంగా వక్రీకరించడం తగదన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు తనపై బురదజల్లుతున్నారని, తనపై వస్తున్న అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధామని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటివరకు ఏ అధికారిక విచారణలోనూ ఎలాంటి అక్రమాలు నిరూపితం కాలేదని, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకే ప్రత్యర్థులు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో మండలంలో మార్కెట్ యార్డులు, రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని వివరించారు. మంత్రికి, తనకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల్లో వాస్తవం లేదని, తామంతా సమన్వయంతోనే పని చేస్తున్నామని చెప్పారు.ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం కేవలం రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నదేనని ఆయన విమర్శించారు. "చేయి చేజారింది" అంటూ ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు నమ్మవద్దని కోరారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తన సత్తా చాటుతుందని తిరుపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు,ఉల్లంపల్లి సర్పంచ్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరుశురాములు, ఎండి కుత్బుద్దీన్, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గొట్టే రఘు బాబు తదితరులు ఉన్నారు.

# సింగరేణి డే వేడుకలకు బడ్జెట్ తగ్గించారోచ్...

**- ఏరియాలలో ఫంక్షన్లు ఎత్తివేత... - జీఎం కార్యాలయంలో వేడుకలు నిర్వహించాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్వహించే సింగరేణి "డే" వేడుకలకు యాజమాన్యం బడ్జెట్ ను తగ్గించింది. 2025–26వ ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి డే వేడుకల నిర్వహణ కోసం 12.11.2025న రూ.47 లక్షలు యాజమాన్యం బడ్జెట్ కేటాయించింది. కానీ రూ.39 లక్షలు కుదించి రూ.8 లక్షలతో సింగరేణి డే వేడుకలు నిర్వహించాలని ఈ నెల 12వ తేదీన మరో సర్క్యులర్ జారీ చేసింది. దీంతో సింగరేణి "డే" రోజున నిర్వహించే అన్ని ఫంక్షన్లు ఎత్తివేసి ఏరియాలలోని జీఎం కార్యాలయాల్లో మాత్రమే వేడుకలు నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా వారీగా పాత, కొత్త బడ్జెట్ కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి. కార్పొరేట్(సెంట్రల్ ఫంక్షన్) కు పాత బడ్జెట్ రూ.15,35,100/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.లక్ష, కొత్తగూడెం డివిజన్ కు పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, ఏల్లందుకు పాత బడ్జెట్ రూ.2,25,750/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, మణుగూరుకు పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, భూపాలపల్లికి పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, ఆర్జీ-1కు పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, ఆర్జీ-2 కు పాత బడ్జెట్ రూ.2,82,188/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.55 వేలు, ఆర్జీ-3 %డ% అడ్రియాలకు పాత బడ్జెట్ రూ.2,82,188/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.55 వేలు, బెల్లంపల్లి కి పాత బడ్జెట్ రూ.2,25,750/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.50 వేలు, మందమర్రికి పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, శ్రీరాంపూర్ కి పాత బడ్జెట్ రూ.3,38,625/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.60 వేలు, హైదరాబాద్ కు పాత బడ్జెట్ రూ.56,438/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.20 వేలు, జైపూర్ ఎస్టీపిపి పవర్ ప్లాంట్ కు పాత బడ్జెట్ రూ.67,725/- ఉండగా కొత్త బడ్జెట్ రూ.25 వేలు, నూతనంగా ప్రతిపాదించిన ఏరియాలు సత్తుపల్లి కి రూ.50 వేలు, నైని ఏరియా కు రూ.35 వేలు బడ్జెట్ కేటాయించారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం -2 ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ప్రభావిత ప్రాంతాలైన వీర్లపల్లి, విఠల్ నగర్, రమేష్ నగర్ తదితర నిరుద్యోగ యువతకు రెమిడేషన్ ప్లాన్ కింద నిర్వహించే ఉచిత డ్రైవింగ్ శిక్షణను ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకొని డ్రైవింగ్ లో మెళకువలు నేర్చుకొని నైపుణ్యం సంపాదించి జీవితంలో స్థిరపడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం మాలోత్ రాముడు, ఆర్జీ-2 అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం క్వాలిటీ సుభాష్, ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, డివైపిఎం వేణుగోపాల్, ఎన్విరాన్మెంట్ అధికారి వేణు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, ట్రైనర్ కుమార్, డ్రైవింగ్ శిక్షణ పొందే అభ్యర్థులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్వోటు జీఎం రాముడు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రభావిత ప్రాంత మహిళలకు అందించే స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 ఎస్వోటు జిఎం మాలోత్ రాముడు అన్నారు. వివిధ వృత్తుల పట్ల నైపుణ్యం పెంపొందించడానికి చేపడుతున్న వివిధ శిక్షణ కార్యక్రమంలో భాగంగా (ఆర్.పి %డ% ఎన్.సి.ఆర్.ఎ.పి) ఆధ్వర్యంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ పిహెచ్ కమిట్మెంట్ నిధుల ద్వారా వీర్లపల్లి, విట్టల్ నగర్, రమేష్ నగర్, 7-ఎల్ఈపి పరిసర ప్రాంత మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లో భాగంగా వీర్లపల్లి గ్రామంలో జూట్ బ్యాగుల తయారీ శిక్షణ శిబిరాన్ని ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబం తద్వారా సమాజం బలపడుతుందన్నారు. అందుకని ప్రతి మహిళ వివిధ వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించి తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థిక పరిపుష్టి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఆర్జీ-2 అధికార ప్రతినిధి అరవింద్ రావు (ఎజిఎం పర్సనల్), ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి వేణు, శిక్షకురాలు రజిత, శిక్షణ పొందిన అభ్యర్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో వెన్నంపల్లి విద్యార్థుల ప్రతిభ.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొన్నారు. ఈ పరీక్షలో మొదటి ర్యాంక్ కే రామ్ చరణ్, 2వ ర్యాంకు ఎస్ శృతి విజేతలుగా నిలిచారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వరి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీవాణి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం ఆటతో మేధాశక్తి పెంపు

**సూర్య, మల్లాపూర్**



చదరంగం ఆటతో విద్యార్థులకు మేధాశక్తి పెంపొందుతుందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే చొరవతో చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పిస్తున్న చెస్ బోర్డు లను మండల కేంద్రంతో పాటు సాతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు మొబైల్ ఫోన్ లు వాడకం తగ్గించాలని మేధస్సు ను పెంచే క్రీడల పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.